క్లుప్తంగా

నల్లగొండ ఎంపీ టికెట్ బీసీలకు కేటాయించాలి

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థానాన్ని బీసీలకు అన్ని పార్టీలు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేశ్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు టికెట్ ఇచ్చే పార్టీలకు బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలందరూ ఐక్యంగా ఉండి ఏ రాజకీయ పార్టీ టికెట్ ఇవ్వకున్న పోటీలో ఉంటామన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బాజీ, రాజు, భీమారాజు, శ్రీకాంత్, శరత్, కష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

దేవరకొండ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచిపెడుతుందని ఆరోపించారు. వెంటనే భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూలూరి వెంకట్రాములు, అలమోని మల్లయ్య, సైదులు, అంభయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా కృష్ణయ్య


నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

పెద్దవూర : కాంగ్రెస్ పార్టీ పెద్దవూర మండల కార్యదర్శిగా కాంసానిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాంసాని కృష్ణయ్యను నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని గురువారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గడ్డంపల్లి వినయ్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు అహర్నిషలు పాటుపడతానని తెలిపారు.

రేపు సీపీఎం మండల కార్యదర్శుల సమావేశం

నల్లగొండ టౌన్: సీపీఎం మండల కార్యదర్శుల సమావేశం శనివారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

క్రమశిక్షణతో విద్యార్థులకు భవిష్యత్


మాట్లాడుతున్న ఎస్‌ఐ నాగరాజు

నల్లగొండ రూరల్: క్రమశిక్షణ గల విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని నల్లగొండ టూటౌన్ ఎస్‌ఐ నాగరాజు అన్నారు. గురువారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి సామాజిక అవగాహనతోపాటు కుటుంబ బాధ్యతలు గుర్తుంచుకుని క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కష్టపడి చదివించిన తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. ఇష్టంతో చదివి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. విద్యార్థి దశలో మంచి మార్గం ఎంచుకుంటే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఘనశ్యామ్, అధ్యాపకులు జబీన్, రాజు, శైలజ, సుధాకర్, రేణుక, రమేష్, దేవవాణి, భాస్కర్‌రెడ్డి, అపర్ణ చతుర్వేది, రాజారామ్ పాల్గొన్నారు.

మోదీతోనే దేశం అభివృద్ధి

- విజయసంకల్ప యాత్ర ప్రముఖ్ నెల్లి శ్రీ వర్ధన్‌రెడ్డి


హాలియా : మాట్లాడుతున్న విజయ సంకల్ప యాత్ర ప్రముఖ్ నెల్లి శ్రీ వర్ధన్‌రెడ్డి


మిర్యాలగూడ : విజయసంకల్ప యాత్రలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

హాలియా : ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గాల విజయ సంకల్ప యాత్ర ప్రముఖ్ నెల్లి శ్రీ వర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం హాలియాలోని బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్ధాలు, కుంభకోణాల చరిత్ర కగిలిన కాంగ్రెస్ పార్టీవి అమలు కానీ గ్యారంటీలని విమర్శించారు. అప్పులు ఉన్నాయని హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలకు డబ్బులు ఎక్కడ నుంచి తెస్తారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో సృష్టించిన విధ్వంసానికి బలైన ప్రజలకు భరోసా కల్పించడానికి విజయ సంకల్పయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆర్థికాభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలోనే దేశం 11వ స్థానం నిలిచిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే మోదీ గ్యారంటీ అన్నారు. దేశ ప్రజలు నరేంద్రమోదీ పాలనను కోరుకుంటున్నారన్నారు. తిరిగి మోదీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకులు జితేంద్రగుప్త, శ్రీనివాస్, రంజిత్ యాదవ్, డాక్టర్ రవికుమార్, బండారు ప్రసాద్, చెన్ను వెంకటనారాయణ రెడ్డి, నర్సింహ్మ గౌడ్, మన్మధరెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

ఈ ప్రాంత రైతాంగానికి కృష్ణా జలాల వాటా దక్కాలి

మిర్యాలగూడ : నల్లగొండ జిల్లా ప్రజలు, రైతంతాగానికి కృష్ణా జలాల వాటా దక్కేవిధంగా చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయసంకల్ప యాత్ర బుధవారం మిర్యాలగూడకు చేరుకుంది. రాజీవ్‌చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో అయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోని మోదీకి బహుమతిగా అందించేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ కుటుంబ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదని, అప్పుల కుప్పగా మార్చి బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారన్నారు. ఈ యాత్రలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్, రేపాల పురుషోత్తంరెడ్డి, మదన్‌మోహన్, సరిత, సాంబయ్య, ఎడ్ల రమేష్, సత్యప్రసాద్,నియోజకవర్గ ఇన్‌చార్జి రతన్‌సింగ్, పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పులి విద్యాసాగర్, నాయకులు సీతారాంరెడ్డి, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. గురువారం దేవరకొండ మండల పరిధిలోని కట్టకొమ్ముతండా, గుడిలచ్చతండా, జర్పులతండా, పద్మట్‌పల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పద్మట్‌పల్లి పాఠశాలలో మనం-మన బడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, ఆలపల్లి నర్సింహా, ఎంపీడీఓ సుదర్శన్‌రెడ్డి, నాయకులు పల్లా నర్సింహారెడ్డి, జీవన్‌రెడ్డి, పర్వతాలు, దేవేందర్‌రెడ్డి, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అందరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి


వెంకటాద్రిపాలెంలో రామాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి ఆయన భూమి పూజలు నిర్వహించడంతోపాటు గోగువారిగూడెంలో శ్రీ కనకదుర్గ, ముత్యాలమ్మ అమ్మవార్ల దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యకర్మంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, చౌగాని భిక్షం, మాజీ సర్పంచ్‌లు బారెడ్డి అశోక్‌రెడ్డి, బండ్ల మట్టయ్య, నాయకులు గడగోజు ఏడుకొండలు, బారెడ్డి నాగమణిఅశోక్‌రెడ్డి, మాలావత్ రవీందర్‌నాయక్, ఆకుమర్తి వెంకటేశ్వర్లు, సైదాచారి, శేఖర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

వేములపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం ఆసుపత్రికి వచ్చి చిర్ర మల్లయ్యను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చౌగాని భిక్షం, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మట్టయ్య, సందీప్ పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి అధికారులే బాధ్యత వహించాలి

మిర్యాలగూడ టౌన్ : ఇంటర్ పరీక్షకు నిమిషం నిబంధనతో అనుమతించకపోవడంతో ఆత్మహత్య చేసుకుందని, ఆ విద్యార్థి మృతికి అధికారులు బాధ్యత వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జాజుల లింగం గౌడ్ అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో ఆదిలాబాద్ జిల్లా జైనద్ మండలం మంగుర్ల గ్రామానికి చెందిన శివకుమార్ ఇంటర్ పరీక్షలకు ఆలస్యం కావడంతో పరీక్ష రాసేందుకు అధికారులు అనుమతించకపోవడంతో సాత్నాల ప్రాజెక్టు డ్యాంలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ నిబంధనలను ఎత్తివేయాలని, విద్యార్థి మృతికి కారణమైన ఇంటర్మీడియేట్ అధికారులే పూర్తి బాధ్యత వహించి విద్యార్థి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

గుడి నిర్మాణానికి విరాళం

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్‌లో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ గుడి నిర్మాణానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్త్య రమేశ్‌నాయక్ రూ.2.50లక్షల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని, ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎంపీటీసీ కోతి యుగేందర్‌రెడ్డి, అంజయ్య, రవీందర్, జీవన్ భగత్, నరేశ్‌గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకోగలం


గ్రంథాలయంలో టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను విడుదల చేస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ టౌన్ : విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. గురువారం స్థానిక మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్-ఏఐఎఫ్‌బీ అనుబంధ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పదో తరతగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1800 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కావడం అభినందనీయం అన్నారు. టాలెంట్ టెస్టులు నిర్వహించడంతో విద్యార్థుల్లోని భయం పోతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు పదో తరగతి పరీక్షలే ప్రధానమన్నారు. ప్రతి విద్యార్థి ఒత్తిడికి లోను కాకుండా చదువుపైన ఆత్మ విశ్వాసంతో ఇష్టపడి చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌బీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎద్దు ప్రవీణ్, లైబ్రరీ పర్యవేక్షకులు ఎల్ఎన్‌రెడ్డి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నేత పరంగి రాము, మారోజు వినయ్, మురళి, పద్మ, ఎండి జలీల్, మురళియాదవ్, రామాచారి, సురేష్, నాగరాజు, మధుసూధన్‌రెడ్డి, రామకష్ణ, బండ చైతన్య, శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వడ్డీపై 90శాతం రాయితీ

- మున్సిపల్ కమిషనర్ యూసుఫ్


మాట్లాడుతున్న కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వడ్డీపై ప్రభుత్వం 90శాతం రాయితీ కల్పించిందని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ అన్నారు. గురువారం స్థానిక చాంబర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఆస్తి పన్ను చెల్లించేందుకు 90శాతం వడ్డీపై రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం 101 జీఓను విడుదల చేసిందన్నారు. మున్సిపాలిటీలో 2023–24 ఆర్థిక సంవత్సరం వరకు సుమారు రూ.16కోట్లు బకాయిలు ఉండగా అందులో రూ.8.20కోట్లు వరకు వడ్డీ రాయితీతో మున్సిపాలిటీకి వచ్చే రూ.82లక్షలు మాత్రమే అని తెలిపారు.వడ్డీపై 90శాతం రాయితీతో రూ. 7.4 కోట్ల రూపాయల వరకు పన్నుదారులకు లబ్ధి చేకురుతుందన్నారు. ఆస్తి పన్ను వసూళ్లకు ప్రత్యేక కార్యక్రమాన్ని ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి, ఆర్ఐ రాకేష్, అకౌంటెంట్ ఎం. కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా ఎదగాలి


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

హాలియా : గ్రామీణ ప్రాంత విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా ఎదగాలని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గుండా కృష్ణమూర్తి అన్నారు. గురువారం హాలియా జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులు పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు పేరుతేవాలని కోరారు. ప్రణాళికాబద్ధంగా చదివితేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభను కనబర్చిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న గ్యాస్ ఏజెన్సీ వర్కర్లు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని గ్యాస్ ఏజెన్సీలో డెలవరి బాయ్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన భీమనపల్లి సైదులు కుటుంబానికి మంజీరా, చారుమతి, శ్రీవెంకటేశ్వర, హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీల వర్కర్లు అందరూ కలిసి రూ.26,500లను గురువారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమనపల్లి సైదులు గతంలో గ్యాస్ ఏజెన్సీలో డెలవరి బాయ్‌గా పనిచేశాడని, కొద్ది రోజులుగా ఆరోగ్యం సహకరించకపోవడంతో గ్యాస ఆఫీస్ వద్ద టీ గ్లాసులు, బుకింగ్ పేపర్లు అమ్ముకునేవాడని, మళీ పరిస్థితులు అనుకులించకపోవడంతో అనారోగ్యంతో మృతి చెందడాన్నారు. మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు గ్యాస్ ఆఫీసు వర్కర్లు, గ్యాస్ డెలివరి బాయ్స్‌లందరం కలిసి తమ వంతుగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.

ఉద్యోగులు విధుల్లో మంచిపేరు తెచ్చుకోవాలి


ఎంపీడీఓ కార్యాలయంలో జ్యోతిలక్ష్మిని సన్మానిస్తున్న ఉద్యోగులు

మిర్యాలగూడ టౌన్ : ఉద్యోగులు విధుల్లో పేరు ప్రతిష్ఠలు తెచ్చుకోవాలని ఎంపీపీ నూకల సరళహనుమంతరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులులందరూ కలిసి బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓను శాలువాతో ఉద్యోగులందరూ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధిలో మిర్యాలగూడ మండలాన్ని ముందంజలో ఉండే విధంగా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ చిల్లంచర్ల ఆదినారాయణ, ఎంఈఓ బాలాజీనాయక్, మండల పరిషత్ సువరిండెంట్, అడవిదేవులపల్లి ఇంచార్జీ ఎంపీడీఓ కరుణాకర్ రావు, సినియర్ జర్నలిస్టులు ఖాజాహమీదుద్దీన్, ఎండి అస్లాం, జంగా లక్ష్మణ్ యాదవ్, బొంగరాల మట్టయ్య, మందా సైదులు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్

కొండమల్లేపల్లి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఆర్.సంతోష్, సీఎస్పీ ఆపరేటర్ జవహర్, అంకులమ్మ, మహేశ్, హెచ్ఎం చేరుపల్లి శ్రీనివాసులు, సైదానాయక్, శ్రీపతిరావు, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం ఉపసంహరించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాంతయ్య

నల్లగొండటౌన్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఆధార్ అనుసంధానం ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండలో నిర్వహించిన జిల్లా వ్యవసాయ సంఘం సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం బ్యాంకుతో లింక్ చేయవద్దన్నారు. ఆధార్ అనుసంధానం చేసుకోలేదనే కారణంగా కూలీలకు కేంద్ర ప్రభుత్వం పనులు కల్పించడం లేదన్నారు. లొడంగి శ్రవణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నరసింహ, చెడుబుద్ది ఉష, వేముల బుచ్చయ్య, కాగిత వెంకన్న, శంకర్‌నాయక్, ఇరిగి సంజీవ, వెంపటి శ్రీనివాస్, పాల్గొన్నారు.

వరద కాలువకు నీటిని విడుదల చేయాలని వినతి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నాగార్జునసాగర్ : తాగు, సాగునీటి అవసరాలకు ఏఎమ్మార్పీ వరద కాల్వకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి గురువారం ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పదివేల ఎకరాలకు పైగా పండ్ల తోటలు, బోర్లు, బావులు కింద వరి, శనగ, మిరప పంటలను సాగు చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో 90శాతం బోర్లు ఎండిపోయాయని, వాగులు, చెరువులు పూర్తిగా ఎండిపోయి సాగు, తాగు నీటికోసం రైతులు లబోదిబోమంటున్నారని విన్నవించారు. నియోజకవర్గం నుంచి వెళ్లే ఏఎమ్మార్పీ వరద కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు నింపితే భూగర్భజలాలు పెరిగి బోర్లు, బావులు పోస్తాయని దీంతో రైతులు కొంతమేర పంటలను కాపాడినవారు అవుతారన్నారు. కనీసం కాలువకు వారం రోజుల పాటు నీటిని విడుదల చేయించి రైతాంగాన్ని ఆదుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే బషీర్, కేవీపీఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున, నరేష్, భీమా, జ్యోతిరాం పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన


డ్రెయినేజీ నిర్మాణ పనులను శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ నాగలక్ష్మి

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఏడో వార్డులోని సీఎంఎస్ గోదాం వద్ద గురువారం డ్రెయినేజీ నిర్మా ఇ పనులకు కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సంద్బంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఆ ప్రస్తుతతం ఈ రోడ్డులో డ్రైయినేజీ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున ఈ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ పాదూరి ప్రసాద్, పాదూరి శరత్., గున్నం రామారావు, మాన్యం శ్రీనివాస్‌రావు, ఎడుకొండలు, అంజి యాదవ్, ఈదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న ఏపీఓ సూర్యానాయక్

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను గురువారం ఏపీఓ సూర్యానాయక్ పరిశీలించి మాట్లాడారు. కూలీలందరూ తప్పని సరిగా సమయపాలనను పాటించాలని, నిర్దేశించిన పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఇంజనీరు శంకర్, జానకి, మధు, బాలకృష్ణ తదితరులున్నారు.

ఆస్పత్రి ఎదుట ఆత్మహత్యాయత్నం

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలోని ఓ ఆస్పత్రి ఎదుట వస్కుల మట్టయ్య అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆస్పత్రి నిర్వాహకులు తమకు తప్పుడు వైద్యం చేశారని ఆరోపిస్తూ ఓ రోగి బంధువులు జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారని, రోగి బంధువులతో పాటు వెళ్లిన తనపై ఆస్పత్రి నిర్వాహకులు బెదిరింపులకు గురిచేస్తున్నారని వస్కుల మట్టయ్య తెలిపారు. దీంతో మనస్తాపంతో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆస్పత్రి ఎదుట ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డానని చెప్పాడు. ఆస్పత్రి నిర్వాహకులపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు. కాగా, మట్టయ్య ఫిర్యాదు తమకు అందిందని, దీనిపై విచారణ చేస్తున్నామని ఎస్ఐ సతీష్‌వర్మ తెలిపారు.

రోడ్డుపై నిలిపిన ఇసుక ట్రాక్టర్లకు జరిమానా

నల్లగొండక్రైం: రోడ్లపై నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ట్రాక్టర్లను నిలిపితే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని ట్రాఫిక్ సీఐ డానియెల్ అన్నారు. గురువారం నలగొండ పట్టణం సాగర్ రోడ్డు సర్కిల్ వద్ద రోడ్డుపై పార్కు చేసిన 16 ఇసుక ట్రాక్టర్లకు ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధించారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.1100 చొప్పున జరిమానా విధించారు. మైనింగ్ అనుమతి లేని ఇసుక ట్రాక్టర్లను వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో ఇసుక బుక్ చేసుకుంటే సంబంధిత లొకేషన్‌కు వెళ్లకుండా రోడ్డుపై పార్కు చేయడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. సీఐ వెంట ఎస్ఐ కృష్ణమూర్తి, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా కాశీ విశ్వేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలో కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు గురువారం కనులపండువగా జరిగాయి. అనంతరం కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి కల్యాణాన్ని బాల బ్రహ్మానందశర్మ, వేద పండితులు ఘనంగా నిర్వహిం చారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, పబ్బు సాయిశ్రీ సందీప్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మారెడ్డి అంజిరెడ్డి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వరప్రసాద్, రమేష్ కుమార్, చంద్రమౌళి, పరమేష్, నాగరాజు, బాలు వర్మ, కేసాని కవిత, హాలియమ్మ, లక్ష్మి, నిర్మల, జయమ్మ, సువర్ణ, చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందజేత

అడవిదేవులపల్లి : గ్యాస్ లేని నిరుపేదలకు కేంద్రం ప్రభుత్వ ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్లను మండల కేంద్రంలో గురువారం పంపిణీ చేశారు. 22 మంది లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్‌ను అందించినట్లు కూరాకుల రవీందర్‌కుమార్ తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


చింతచెట్టుతండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండలం చింతచెట్టుతండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రాంమ్మూర్తి, ఉపాధ్యాయులు గుంటూరు ఆశాలతతో పాటు పలువురు సిబ్బంది తదితరులున్నారు.